TRC
TELANGANA
RESOURCE CENTRE

5.11.13

పత్రికా ప్రకటన

# జీవోఎంకు టీఆర్‌సీ సమర్పించిన సూచనలు

**శ్రీయుత గౌరవనీయులైన గ్రూప్ ఆఫ్ మినిష్టర్స్, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ గారికి....**

1. పది జిల్లాలు అనగా మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, రంగారెడ్డి, హైదరాబాద్, నల్గొండ, ఖమ్మం, వరంగల్‌లతో 119 అసెంబ్లీ నియో జకవర్గాలు మరియు 17 లోక్‌సభ నియోజకవర్గాలతో కూడిన తెలంగాణ రాష్ట్రాన్ని మేము ప్రతిపాదిస్తున్నాము.

2. రాష్ట్ర రాజధాని నిర్ణయానికి సంబంధించిన ఏర్పాటు ఏదీ కూడా రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టంలో లేదు. తెలంగాణేతర ప్రాంతాలతో కొత్తగా ఏర్పడే రాష్ట్రం తన రాజధానిని తానే నిర్ణయించుకుంటుంది. ఉమ్మడి లేదా సంయుక్త రాజధాని ప్రతిపాదనను మేము తిరస్కరిస్తున్నాం. రాష్ట్రాల రాజధానులను ప్రతిపాదించడంపై కేంద్రం పట్టుబట్టడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం.

3. తెలంగాణేతర ప్రాంతాలతో కూడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన రాజధాని నగరం ప్రకటనను, ఆ రాష్ట్ర ఏర్పాటు సమయంలోనే ప్రకటించుకోవచ్చు.

4. మాపై ఎప్పుడూ వివక్షతోనే ప్రవర్తించారు. తెలంగాణ ప్రాంతంలో వెనుకబడిన జిల్లాలుగా గుర్తించబడిన, ప్రకటించబడిన వాటికి కేంద్రం తగు ఆర్థిక ప్యాకేజీలు ప్రకటించాలి.

5. శాంతిభద్రతలు అనేది రాష్ట్రానికి సంబంధించిన అంశం. రాష్ట్రంలో శాంతి భద్రతలను మరియు అంతర్గత భద్రత సంబంధిత అంశాలను సంబంధిత రాష్ట్రమే నియంత్రించాల్సి ఉంటుంది. అవసరమైతే రాష్ట్రం కేంద్రం సాయం తీసుకుంటుంది.

6. సహజవనరులకు సంబంధించి అన్ని ప్రస్తుత ఒప్పందాలు మరియు కేటాయింపులను పున: సమీక్షించాలి.

పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలి. అది తెలంగాణ హక్కులకు విరుద్ధమే గాకుండా మానవ ఆవాసాలకు మరీ ముఖ్యంగా రాజ్యాంగలోని 5వ షెడ్యూల్ కింద రక్షణ పొందిన గిరిజనుల భూములను వినాశనం చేస్తుంది. పరిసర ప్రాంతాల్లో పర్యావరణ సుస్థిరతకు కూడా విఘాతం కలిగిస్తుంది.

7. తెలంగాణ నూతన రాష్ట్రానికి విద్యుత్ ఉత్పాదన కోసం బొగ్గు, సహజవాయువులను ప్రాధాన్యపూరితంగా కేటాయించాలి. తెలంగాణ కోసం 5000 ఎంవీ విద్యుత్ పంపిణీకోసం రూ.70,000 కోట్ల ప్యాకేజీని కేంద్రం అందించాలి.

8. ఆంధ్రాతో విలీనం సందర్భంగా కలసి పోయిన తెలంగాణ ఆస్తులు, ప్రభుత్వరంగ సంస్థలు, భూములను రెండు రాష్ట్రాల మధ్య జరిగే పంపకాల్లో చేర్చకూడదు. అవి కేవలం తెలంగాణకు మాత్రమే చెందినవి.

రెండు ప్రాంతాల వినియోగం ఆధారంగా రెండు రాష్ట్రాల మధ్య అప్పులను పంచాలి.

9. జీవో 610 మరియు తదనంతర జీవోల వర్తింపు పూర్తయ్యేవరకు కూడా ఉద్యోగుల విభజనకు సంబంధించిన కమిషన్ ఏర్పాటు చేయకూడదు మరియు ఉద్యోగుల నుంచి ఆప్షన్లు స్వీకరించకూడదు. ఉద్యోగులను పునర్ కేటాయించేందుకు ముందుగా, ఏర్పడే ఖాళీలన్నింటినీ సంబంధిత రాష్ట్రాలు భర్తీ చేయాలి.

10. తొమ్మిదో పాయింటులో పేర్కొన్న దృక్కోణంతో ఆర్టికల్ 371డిని సమీక్షించాల్సి ఉంటుంది.

11. ఎ) స్టేట్ ఆర్కైవ్స్ తెలంగాణలోనే ఉండాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఎప్పటి నుంచో చరిత్రకు, సంస్కృతికి భాండాగారంగా తెలంగాణ వెలుగొందుతోంది. ఇప్పటికే అమల్లో ఉన్న నియమాలను అనుసరించి, ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్రానికి చెందిన ఏదైనా డాక్యుమెంట్‌నైనా కాపీ చేసి ఆ రాష్ట్రానికి అందుబాటులో ఉంచవచ్చు.

బి) ఇన్నేళ్ళుగా జరిగిన పర్యావరణ, ఆవరణ సంబంధిత మరియు సాంస్కృతిక నష్టాలకుగాను హైదరాబాద్ మరియు దాని పరిసర ప్రాంతాల పునరుద్ధరణకు 2,00,000 కోట్లు కేటాయించాల్సిందిగా మేము కోరుతున్నాము. నదులు, చెరువులు, మునిసిపల్ వ్యవస్థలు ఎన్నో ఇన్నేళ్ళ కాలంలో విధ్వంసమయ్యాయి. తక్షణం వాటిని పునరుద్ధరించాల్సి ఉంది.

**ఎం. వేదకుమార్**
**చైర్మన్**
**తెలంగాణ రిసోర్స్ సెంటర్**
**Mobile: 9848044713**
**E-Mail: vedakumarm@yahoo.com**